ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 24, ఆగస్టు 2026 16 పేజీలు



# ఖాకీల్లో.. బద్నాం.. బాద్‌షాలు!

## యూనిఫాంలో డబుల్ గేమ్.. పోలీస్ పేరుతో వసూళ్ల దందా..!

ఉన్నతాధికారి పేరు..
కిందిస్థాయిలో దందా..!
అందితే జుట్టు.. అందకపోతే పాదరక్షలు..!
పైకి పతిత్తు గింజలు.. లోపల కుట్రల వలలు..!
ఖాకీ చాటున సెటిల్మెంట్ల దందా..!
సివిల్ కేసుల్లో ఖాకీల జోక్యం..
అక్రమ వసూళ్లకు అధికారుల పేర్ల అడ్డం..
తప్పులు వారివి.. నెపం ఉన్నతాధికారులపై..
కేసుల్లో క్రెడిట్ తమదే.. వైఫల్యమైతే పైవారిదే..
నిబద్ధత గల అధికారులపై విషప్రచారం
ఇంటి దొంగలపై నిఘా ఏదీ..?
సర్కిల్,సబ్ డివిజనల్ ఆఫీసుల్లో 'డబుల్ గేమ్' చర్చ
లోతుగా విచారిస్తే 'బాద్‌షాల' చిట్టా వెలుగు లోకి.?

క్రైమ్, ప్రభాతవార్త : ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడు.. అన్న సామెతను నిజం చేస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది. తమ స్వలాభం కోసం పోలీస్ సంస్కరణలను తుంగలో తొక్కి తమ సొంత ఎజెండా పాలన సాగిస్తున్నారని పోలీస్ శాఖలో ప్రస్తుతం చర్చ సాగుతోంది. పోలీస్ మాన్యువల్ ప్రకారం నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాల్సిన కొందరు చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని గత కొంతకాలంగా ఉమ్మడి జిల్లాలో జరిగిన కొన్ని ఘటనలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. కమిషనరేట్ లోని కొన్ని సర్కిల్, సబ్ డివిజనల్ కార్యాలయాల్లో కాసులు కురిపించే కేసులపై ప్రత్యేక దృష్టి సారించడం, సివిల్ కేసుల్లో తలదూర్చి బెదిరింపులకు పాల్పడుతూ.. అక్రమ వసూళ్లకు తెగబడుతున్నట్లు. తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సీఎస్‌లో...








# ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే..

వెయ్యేళ్ల చరిత్రకు నవశకం
ఖిల్లా రోప్ వేకి రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల
ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు పురోగతిపైమంత్రి తుమ్మల సమీక్ష
ఖమ్మం చరిత్రకు ప్రతీకలా నిలిచిన ఖిల్లా

2వ పేజీలో...

ఖమ్మం టౌన్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త

ఖమ్మం ఖిల్లా చరిత్ర చూస్తే కాకతీయుల కాలంలో.క్రీ.శ 950 సంవత్సరంలో పునాది పడింది. వెలుగుమట్ల గ్రామానికి చెందిన రంగారెడ్డి లక్ష్మారెడ్డి వెల్మారెడ్డి పొలం పనులు చేస్తుండగా నిధి దొరికింది.కాకతీయ ప్రభువు ఆజ్ఞతో ఆ నిధితో కోట నిర్మాణానికి పునాది వేశారు. క్రీ.శ1006 సంవత్సరానికి కోట నిర్మాణం పూర్తి చేశారు.

**ఖిల్లా ప్రత్యేకతలు...**

ఖమ్మం ఖిల్లా నిర్మాణ శైలిలో హిందూ శిల్పాలు ఇస్లామిక్ టవర్స్ బౌద్ధ శైలి తో నిర్మాణం చేశారు.నాలుగు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గోడ ఎత్తు 40 నుంచి 80 అడుగులు.. వెడల్పు 15 నుంచి 20 అడుగులతో నిర్మాణం చేశారు. కోటకు పది ద్వారాలు ఉంటాయి వీటిలో పట్టర్ దర్వాజ గా పిలిచే సింహ ద్వారం అతి పెద్దది. కోటకు 60 పిరంగులు మోహరించే సామర్థం కలిగి ఉంది. కోట లోపల నీటి అవసరాలు తీర్చడానికి 60 అడుగులు పొడవు 20 అడుగులు వెడల్పుతో బావి నిర్మాణం

# చదువులో కోత

ప్రైవేటు విద్యాసంస్థల్లో ర్యాంకుల మాటున విద్యా వ్యాపారం!
ర్యాంకర్లకు 'హై క్లాస్'తరగతులు
జనరల్ విద్యార్థులకు అరకొరగా పాఠాలు
ఒక్కరు.. ఇద్దరు ర్యాంకర్లతో భారీ ప్రచారం - మిగిలిన విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యం
విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు
పడిపోతున్న విద్యా ప్రమాణాలు
ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న విద్యా వ్యాపారంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు? సీఎస్

ఖమ్మం, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యను సేవగా కాకుండా లాభదాయకమైన వ్యాపారంగా మార్చుకుంటున్న కొన్ని విద్యాసంస్థల తీరు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ర్యాంకుల పేరుతో విద్యార్థుల మధ్య తరగతుల విభజన, ప్రత్యేక బ్యాచ్‌ల ఏర్పాటు, జనరల్ విద్యార్థులపై నిర్లక్ష్యం, భారీ ఫీజుల వసూళ్లు వంటి అంశాలు విద్యా వ్యవస్థలో అసమానతలను పెంచుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థుల ఫలితాలను తమ ప్రచారానికి ప్రధాన ఆయుధంగా ఉపయోగించుకుంటున్నాయనే విమర్శలు ఉన్నా యి. అయితే ఆ ప్రచారం వెనుక వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే.. మంచి ర్యాంకులు సాధించే కొద్దిమంది విద్యార్థులపై మాత్రమే ప్రత్యేక దృష్టి పెట్టి, మిగిలిన విద్యార్థుల విద్యా ప్రగతిని పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే..

మొదటి పేజీ తరువాయి..

జాఫర్ దౌలా పాలనలో నిర్మాణం చేశారు.

**రాతి మెట్లు వాచ్ టవర్స్ సొరంగ మార్గాలు ఖిల్లా ప్రత్యేకతలు.పాలకులు ఇలా...**

కాకతీయులు పాలనలో నిర్మాణం చేసిన ఖిల్లా తరువాత ముసునూరి నాయకులు.. మెట్టోల నాయకులు. సీతాబ్ ఖాన్ గా మారిన సీతాపతి రాజు కుతుబ్ షాహీలు శ్రీ కృష్ణ దేవరాయలు అసఫ్ జాహీలు పాలన తరువాత 1948 లో భారత ప్రభుత్వం పాలనలోకి చేరింది.వెయ్యేళ్ల చరిత్రకు నవశకం..లా రోప్ వే నిర్మాణం.రోప్ వే నిర్మాణానికి రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల. ఉద్యమాల గుమ్మం ఖమ్మం గడ్డ పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లా ఔనత్యం ముందు తరాలకు తెలిసేలా పర్యాటక రంగంలో మకుటంలా నిలిచేలా ఖిల్లా అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.ఖిల్లా పై రోప్ వే నిర్మాణం చేయాలనే పట్టుదలగా ఉన్న మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరాక ఖమ్మం స్థానిక ఎమ్మెల్యే గా మంత్రి తుమ్మల రోప్ వే నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఖమ్మం పర్యాటక రంగంలో మంత్రి తుమ్మల ముద్ర.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు నుంచి పర్ణశాల వరకు.. పర్యాటక రంగంలో తనదైన ముద్ర వేశారు మంత్రి తుమ్మల. ఖమ్మం శాసనసభ్యుడు గా తన సొంత నియోజక వర్గంలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు మంత్రి తుమ్మల.ఖిల్లా రోప్ వే నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి ఐకాన్ గా మారుతుందని.. స్థానికులే కాకుండా ఖమ్మం నగరానికి వచ్చే పర్యాటకులకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న కోట చూడటమే కాకుండా రోప్ వే.. ప్రయాణం ఎంతో ఉత్సాహంగా మారుతుందని పర్యాటక ప్రియులు రోప్ వే జర్నీ కోసం ఎదురు చూస్తున్నారు.ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణం తలపెట్టిన మంత్రి తుమ్మలపై పర్యాటక ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కామేపల్లిలో ఘనంగా శ్రావణమాసం బోనాలు

**ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయికి పూజలు బోనాలు సమర్పించిన మహిళలు**

**బోనం ఎత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారి**

**ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద భక్తుల సందడి**





**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కామేపల్లిలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం మహిళలు బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తలపై బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి కి పూజలు,జలాభిషేకం నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. వర్షాలు పుష్కలంగా కురవాలని, సమృద్ధిగా పంటలు పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని,అందరినీ చల్లగా చూడాలని కోరుతూ మహిళలు వేడుకున్నారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు.దీంతో ముత్యాలమ్మ గుడి వద్ద భక్తుల సందడి నెలకొంది.ఓ చిన్నారి కూడా బోనమెత్తి వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోనాల వేడుకలతో కామేపల్లి లో పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం, కోలాహలం నెలకొంది.గత ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు. ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించిన కొద్దిసేపటికి వర్షం కురవడంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా మండల పరిధిలోని పాత లింగాల, జాస్తిపల్లి, ముచ్చర్ల, గరిడేపల్లి తదితర గ్రామాల్లో కూడా శ్రావణమాసం బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలలో మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, సర్పంచ్ కిన్నెర సుజాత,మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువజనులు, రైతులు, గుడిమెట్ల శేఖర్, గరిడేపల్లి సర్పంచ్ ధరావత్ కంసేలి, ధరావత్ ప్రసాద్, గుగులోతు గోపి తదితరులు పాల్గొన్నారు.





# గోదావరి తీరాన భక్తి పారవశ్యం

**అంగరంగ వైభవంగా గోదావరి మాతకు నదీహారతులు**

**జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం**

**భద్రాచలం, ఆగస్టు 23(ప్రభాతవార్త):**
భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద గోదావరి మాతకు నదీహారతి కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ బహుళ ఏకాదశి సందర్భంగా లోకకళ్యాణార్థం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైన పవిత్ర భద్రాచల క్షేత్రంలోని గోదావరి తీరంలో ప్రతి ఆదివారం నదీహారతి నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశ విదేశాల నుంచి భద్రాచలానికి వచ్చే భక్తులు నదీహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని తెలిపారు.సాయంత్రం 6.30 గంటలకు జైశ్రీరామ్ నామస్మరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం శ్రీరాముడి అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం నిర్వహించారు. పూజా ద్రవ్యాలతో గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన చేశారు. పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా భక్తులు 108 సార్లు 'ఓం శ్రీరామాయ నమః' అంటూ శ్రీరామ నామస్మరణ చేశారు.అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామివారికి 12 సార్లు హారతి ఇచ్చి, గోదావరి మాతకు 21 సార్లు హారతి సమర్పించారు. మంత్రోచ్చారణలు, దీపాల వెలుగులు, భక్తుల జైశ్రీరామ్ నామస్మరణతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.లోకకళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాముని అనుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ కోరారు.కార్యక్రమం అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించారు. రవికుమార్-లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సమర్పించిన పులిహోర ప్రసాదం, నైవేద్యాన్ని భక్తులకు పంపిణీ చేశారు. నదీహారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని భద్రాచలంలోని శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ నిర్వాహకులు అందించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు సత్యప్రసాద్ శర్మ, వీరభద్ర శర్మ, చంద్రశేఖర్ శర్మ, రామాచార్యులు, సుబ్రహ్మణ్యాచార్యులు, తేజ శర్మ, తిరుపతిరావు, పిఎన్‌వీ రెడ్డి, శివ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విచక్షణతో కూడిన నిర్ణయాలే మంచి భవిష్యత్తుకు బాటలు

**మణుగూరు కోర్టు జడ్జి కంభపు సూరిరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23**
క్షణి కావేశంతో కాకుండా విచక్షణతో తీసుకునే నిర్ణయాలే యువతకు మంచి భవిష్యత్తును అందిస్తాయని ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్,మణుగూరు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కంభపు సూరిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికల విభాగం)లో లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య, భద్రత, గౌరవప్రదమైన జీవనం పొందే హక్కు బాలలకు ఉందన్నారు. హింస, వేధింపులు, దోపిడీ వంటివి ఎదురైతే చట్టపరమైన రక్షణ పొందవచ్చని తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అందుబాటులో ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుకృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, న్యాయవాదులు సావిత్రి, నరసింహారావు, భాస్కర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ రాణి, ఎంఎల్ఎస్సి కోఆర్డినేటర్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# కమ్మ జనసేన సమితి అభివృద్ధి కోసమే కమిటీ పని చేస్తుంది

## అనుభవించడానికి కాదు : చైర్మన్ కట్టా కృష్ణార్జునరావు

వైరా టౌన్ ఆగస్టు 23 (ప్రభాతవార్త)

కమ్మ జనసేన సమితి అభివృద్ధి కోసమే పనిచేస్తుంది కానీ అనుభవించడానికి కాదని మండల కమ్మ జనసేన సమితి చైర్మన్ కట్ట కృష్ణార్జున రావు స్పష్టం చేశారు. ఆదివారం వైరా మండల కమ్మ జనసేన సమితి సర్వసభ్య సమావేశం కట్ట కృష్ణార్జునరావ్ అధ్యక్షతన కమ్మవారి మండపంలో జరిగినది. ఈ సమావేశానికి సేవా సమితి ఫౌండర్ అయిన అడపా అప్పారావు, మధుర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్యదర్శి చింత నిప్పు రాంబాబు, సేవా సమితి మాజీ అధ్యక్షులు చింత నిప్పు వెంకటేశ్వరావు, చింత నిప్పు మురళీధర్ రావు, ఖమ్మం కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు వేజెండ్ల సురేష్ తదితరులు ప్రసంగించారు. సంఘం వార్షిక నివేదికను ప్రవేశపెట్టగా అనేకమంది కమ్మజన ప్రేమికులు అందజేసిన సహకారాన్ని వివరించగా సేవాసమితి ఫౌండర్ కడప అప్పారావు మాట్లాడుతూ తన ప్రాధాన్యతను తగ్గించేలా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు నొచ్చుకున్నారు. అనంతరం కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసమే పని చేస్తున్నామని అనుభవించడానికి కాదని స్పష్టం చేస్తూ వైరా కమ్మజన సేవాసమితికి ఎవరెవరు సహకరించారు సహాయపడ్డ వారెవరో వివరించారు. సేవ సమితి కార్యకలాపాలు కొనసాగినంత కాలం పొందరు అడపా అప్పారావు ఖ్యాతిని సేవాసమితి ని తగ్గించడం అసాధ్యమని అన్నారు. అదే సందర్భంలో ఇంకా కొనసాగవలసిన అభివృద్ధిలో భాగస్వాములు కావాలనుకునే వారి ఆకాంక్షలు అబిస్టాలకు కూడా కమిటీ పరిగణలోకి తీసుకుంటుందని వారి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని కూడా చైర్మన్ వివరించారు. కమ్మ జనసేన సమితి నిర్మాణం కోసం కోట్ల రూపాయల విలువ కలిగిన కళ్యాణమండపం నిర్మించి ఇచ్చిన దివంగత నాయకులు చింత నిప్పు సత్యనారాయణ, గోరంట్ల బిక్షమయ్య, బండి అనంతరామయ్య, తదితరుల కృషిని కూడా వదులుకోబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కమిటీ వద్ద ఉన్న నిధులు భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటించారు. కొండ బాల కోటేశ్వరావు మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అభివృద్ధికి రూపకల్పన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగు హనుమంతరావు, శ్రీ రామినేని రామస్వామి, మెదరమెట్ల శ్రీనివాస రావు, దామా వీరయ్య, అడపా రామకోటయ్య, సూర్యదేవర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు రామానుజవరం గ్రామాల్లో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



తల్లాడ ఆగస్టు 23 :ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు రామానుజవరం గ్రామాల్లో



ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు శ్రావణమాసాన్ని పురస్కరించుకొని భక్తులు చీరసాలతో ముత్యాలమ్మ వద్ద పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు రామానుజవరం గ్రామంలో ప్రభలతో హాజరుకాగా బిల్లుపాడులో పెద్ద సంఖ్యలో మహిళలు నృత్యాలతో దేవాలయం కు హాజరయ్యారు

## నాగేశ్వరరావు మృతికి దొడ్డ నివాళులు

తల్లాడ ఆగస్టు 23: ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం చెందిన మెట్టెల నాగేశ్వరరావు మృతి చెందగా మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు నాగేశ్వరావు మరణం తీరనిలోటని ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ను పరామర్శించారు ఈ కార్యక్రమంలో దొడ్డ చిన్న శీను మారెళ్ళ దేవేందర్ తుమ్మలపల్లి వెంకటేశ్వరావు పిసనపల్లి శీను నరేష్ సురేష్ పాల్గొన్నారు

## నారాయణపురంలో ఉచిత వైద్య శిబిరం



తల్లాడ ఆగస్టు 23:ప్రభాత వార్త

తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రారంభించారు గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు గ్రామంలో జ్వరం వచ్చిన బాధితులు సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ఎంపీ ఓ ఆర్ శ్రీహరికృష్ణ సిబ్బంది చాంద్ సురేందర్ హరి వార్డ్ సభ్యుడు సరికొండ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల

కొత్తగూడెం, ఆగస్టు 23 ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావును పార్టీ వఖంద్స్తగా ప్రకటించింది. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయకర్తగా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయిలో సేవలందించిన గడల శ్రీనివాసరావు తెలంగాణలో వైద్య, ఆరోగ్య రంగానికి విశేష సేవలు అందించారు. జనసేన పార్టీ జాతీయ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనకు అనుగుణంగా జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ సమక్షంలో ఆయన అభ్యర్థిత్వానికి పార్టీ ఆమోదం తెలిపింది. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసన మండలి వేదికగా బలంగా వినిపించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని గడల శ్రీనివాసరావు తెలిపారు. తనను అభ్యర్థిగా ప్రకటించిన పవన్ కళ్యాణ్, రామ్ తాళ్లూరి, శంకర్ గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రుల మద్దతుతో ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకుని తెలంగాణలో జనసేన సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు తనకు ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. "పట్టభద్రుల గొంతుకగా.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం.." అంటూ గడల శ్రీనివాసరావు ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## సింగరేణి పరిరక్షణకు ఐక్య ఉద్యమం

### ఎబీకేఎంఎస్ బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్

కొత్తగూడెం, ఆగస్టు 23 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ) వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఎబీకేఎంఎస్ బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఈ నెల 25న సాయంత్రం 5.30 గంటలకు కొత్తగూడెంలోని కే సీ ఓ ఎ క్లబ్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడంతో సంస్థ రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారంతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి ఆర్థికంగా బలహీనపడితే వేలాది కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, రాజకీయ జోక్యాలకు తావులేకుండా సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు. అలాగే 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై కార్మికుల్లో ఆందోళన నెలకొందని, ఇకనైనా ఆలస్యం చేయకుండా కమిటీని ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల పరిరక్షణ, 12వ వేతన సవరణ కమిటీ సాధన కోసం కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, సింగరేణికి చెందిన ఎస్సి, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నారు. కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించాలని మాధవ నాయక్ కోరారు.

## మహిళా చిరు వ్యాపారులకు పీపుల్స్ ఎగ్జిబిషన్ అండ



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

మహిళా చిరు వ్యాపారాలను ప్రోత్సహించడం అభినందనీయమని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. ఉషోదయ సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పీపుల్స్ ఎగ్జిబిషన్‌ను ఆదివారం మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మహిళల చిరు వ్యాపారాలు వారి కుటుంబ జీవనోపాధికి తోడ్పడటంతో పాటు సమాజానికి కూడా ప్రయోజనం చేకూరుస్తాయని అన్నారు. మహిళా వ్యాపారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు. డాక్టర్ నయీమ్ ఖురేషి మాట్లాడుతూ... దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో కొత్తగూడెంకు వచ్చి తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న వ్యాపారులను అభినందించారు. చిన్న వ్యాపారస్తులను ప్రోత్సహించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఉషోదయ సంస్థ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఎగ్జిబిషన్‌లో ఇమిటేషన్ జ్యువెలరీ, చీరలు, చిన్నారుల దుస్తులు, ఫ్యాషన్ వేర్, రాఖీ స్టాల్స్, ఆయుర్వేద, బ్యూటీ ఉత్పత్తులు, టాయ్స్, లెదర్ ప్రొడక్ట్స్, గేమ్స్, హెల్త్ ప్రొడక్ట్స్ తదితర స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. సోలార్, స్టీల్ డోర్స్‌కు సంబంధించిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సందర్శకులకు లక్కీ డిప్, లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సంస్థ నిర్వాహకులు ఇమంది ఉదయ్ కుమార్, కృష్ణవేణి, మాడెం వేణుగోపాల్, వసుధ, ఇమంది గణేష్, ఇమంది హరికృష్ణ, సుష్మ, రాజ్ భరత్, లక్ష్మి, తరుణ్, సమీర్, హర్ష, భాను, సాయి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శంకర్ జన్మదిన వేడుకలు

### యాచకులకు అన్నదానం

### మానవత్వం చాటిన ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:



పోలవరం జిల్లా ఎటపాక మండలం కెన్‌పురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఎటపాకలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని యాచకులకు అన్నదాన కార్యక్రమం చేపట్టి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పలువురు యాచకులకు భోజనాలు పంపిణీ చేసి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు, అభిమానులు, ఆటో యూనియన్ సభ్యులు మర్మం శంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎస్.కే. అబ్దుల్ ఖాదర్ (ఆటో ఫైనాన్స్), కిష్ట శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు, హరి, రాజు, వై. శ్రీను, టీ. బాబురావు, శేఖర్, శ్రవణ్, గోపయ్య, చినబాబు, చంటి, అంజి, సురేష్, సద్విక్, కొత్తపల్లి గణేష్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సారపాక, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఇచ్చిన ఆగస్టు 24 బంద్ పిలుపుకు బూర్గంపహాడ్ మండల ఆటో యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం విడుదల చేయడంతో పాటు రాష్ట్ర ఆటో యూనియన్ బోర్డు ఏర్పాటు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, సింగిల్ పర్మిట్ విధానం, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఆటోలను నిలిపివేయాలని, కార్మికుల జీవనోపాధిపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆగస్టు 24న చేపట్టనున్న బంద్‌లో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బూర్గంపహాడ్ మండల ఆటో యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.

## 43వ 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో 43వ 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రత శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆంజనేయ స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో మార్మోగింది. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ పారాయణ కార్యక్రమం ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ మేడా ప్రసాద్ హెచ్చరిక

### గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముగ్గురిని

### రిహాబిటేషన్ సెంటర్ కు తరలింపు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, నిషేధిత మాదకద్రవ్యాల జోలికి వెళితే చట్టపరమైన చర్యలు తప్పవని బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ హెచ్చరించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. తాళ్లగొమ్మూరు సమీపంలోని ఐటీసీ జామాయిల్ ప్లాంటేషన్ వద్ద ఆదివారం గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన గడికొప్పుల శశికుమార్, సోము సీతారామిరెడ్డి, మహమ్మద్ అఫ్రోజ్ లను భద్రాచలంలోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి సేవించడం ఆరోగ్యానికి, వ్యక్తిగత భవిష్యత్తుకు హానికరమని, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి విక్రయించడం, సరఫరా చేయడం, సేవించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని చెప్పారు. గంజాయి సేవించడం సరదా కాదు.. అది భవిష్యత్తును నాశనం చేసే వ్యసనంగా మారే ప్రమాదం ఉంది. మాదకద్రవ్యాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవ అని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించడం, విక్రయించడం లేదా ఇతర మాదకద్రవ్యాల కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులకు ప్రజలు సహకరించాలని, తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనపై తగిన శ్రద్ధ వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.

## లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

### ఆరోగ్యంపై అవగాహన

సారపాక, ప్రభాతవార్త:



సారపాక పంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేసి, గ్రామస్థులతో మమేకమై వారి అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని అవసరమైన కుటుంబాలకు అండగా నిలవడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని లిటిల్ కాజ్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. అవసరంలో ఉన్న కుటుంబాల సమస్యలను తెలుసుకుని, తమ పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సేవ అనేది కేవలం సహాయం కాదు.. అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచే బాధ్యత అనే లక్ష్యంతో విద్య, ఆరోగ్యం, అవగాహన, సామాజిక అభివృద్ధి, మానవతా సేవలకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, కో ఆర్డినేటర్ పడిగ నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగి నర్సింహారావుకు పరామర్శ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 23)



దుమ్ము గూడెం గ్రామానికి చెందిన సెర్ప్ ఉద్యోగి గౌరారపు నరసింహారావును ఇటీవల లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ఒక యువకుడు కత్తితో దాడి చేసి హత్య యత్నానికి పాల్పడ్డాడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సెర్ప్ ఉద్యోగి గౌరారపు నర్సింహారావును భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ ఆదివారం పరామర్శించారు ఆరోగ్యం మెరుగు అయ్యేవరకు విశ్రాంతి తీసుకోవాలని సెర్ప్ ఉద్యోగి కుటుంబానికి అండగా ఉంటామని ఆమె ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అన్నె సత్యాలు సర్పంచ్ పొడియం సుబ్బారావు రేగుబల్లి ఉపసర్పంచ్ ఖాదర్ బాషా ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి మోతుకూరి శ్రీకాంత్ వెంకన్న రాజు గోనె మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మొదటి జీతం రాజగోపురం నిర్మాణానికి విరాళం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 23)



తాను మొట్ట మొదటిసారిగా ఉద్యోగంలో చేరి నెల జీతం తీసుకున్న తరువాత తన తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల ఆలోచన మేరకు ఆ జీతాన్ని చిన్న అరుణాచల క్షేత్ర రాజగోపుర నిర్మాణానికి అందించాలని తలచి నెల జీతాన్ని దేవాలయానికి విరాళంగా ఇచ్చి తమకున్న పెద్ద మనసును భక్తి భావాన్ని ఆ కుటుంబం చాటి చెప్పింది వివరాల్లోకెళ్తే భద్రాచలం కు చెందిన నారాయణ ఆయిల్ మిల్లు యజమాని ధార నారాయణ నాగమణి దంపతుల కుమార్తె కృతి తన మొదటి జీతం 16,723 రూపాయలను దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రాజగోపుర నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు ఆదివారం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి ఆ కుటుంబ సభ్యులు విరాళాన్ని అందించారు ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ కృతి కుటుంబ సభ్యులకు అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇటువంటి ఆలోచనలు వచ్చిన ఆ కుటుంబ సభ్యులకు స్వామి కృతజ్ఞతలు తెలిపారు

## స్కార్పియోతో ఢీకొట్టే ప్రయత్నం

### హత్యాయత్నం కేసు నమోదు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

వివాహేతర సంబంధం విషయంలో తలెత్తిన వివాదం చివరకు హత్యాయత్నం కేసు నమోదుకు దారితీసింది. బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై ఎస్సై మెడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ మోలానాను షేక్ ఇస్మాయిల్ తన స్కార్పియో కారుతో ఢీకొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు ఈ ఘటనకు ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధమే కారణమని, ఈ ఘటనపై మోలానా సోదరుడు షేక్ నాగుల్ మీరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పేర్కొన్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, ఇరువర్గాల మధ్య ఉన్న వివాదం, కారుతో ఢీకొట్టే ప్రయత్నం జరిగిన తీరుపై పోలీసులు విచారణ చేస్తున్నారు..కాగా, షేక్ ఇస్మాయిల్‌పై గతంలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి కొత్తగూడెం జిల్లాలో పలు కేసులు ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ అంశంపైనా పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పోలీసుల దర్యాప్తులో పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# 25న జరిగే సర్పంచ్‌ల చైతన్య సదస్సును జయప్రదం చేయండి

**సర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**

**విలేకరుల సమావేశంలో పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేందర్**

ఖమ్మం ఆగస్టు 23, ప్రభాత వార్త:

ఈనెల 25న ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ లేక్ యు క్లబ్ లో జరిగే తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఖమ్మం జిల్లా సర్పంచ్ ల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుసులూరి నరేందర్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. దేశం




అభివృద్ధి చెందాలంటే తొలుత గ్రామాల అభివృద్ధి జరగాలని, గ్రామాలు శక్తివంతంగా స్వచ్ఛందంగా పచ్చదనంగా ఉంటేనే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. 79 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో స్థానిక సంస్థల గ్రామ పాలన రోజు రోజుకు దిగజారి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాత్మ గాంధీ తన కళ్ళలను సహకారం చేసుకునేందుకు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అందుకు అవసరమైన నిధుల కేటాయింపులు సర్పంచ్ పాలనకు కేటాయింపులు చేయాలని కోరారు. చెక్కు పవర్ గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శికి ఉండాలని, 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 243 జి లో ఆర్టికల్లోని 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాలను పంచాయతీలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో 50 శాతం నిధులను గ్రామపంచాయతీలకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రాయల్టీ ట్యాక్సీలు ఇతర రాబడులు గ్రామ పంచాయతీలకు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్పంచుల అందరికీ గౌరవ వేతనం 30 వేలు ఇవ్వాలని కోరారు. రేపు ఖమ్మం లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పిటిసిల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోడిగా వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

## గోదాదేవి సమేత రంగనాథస్వామి నూతన విగ్రహాలకు సంప్రోక్షణ

**శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారి ఆలయంలో శాస్త్రయుక్తంగా హోమం**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 23)

దుమ్ముగూడెం గ్రామంలోనున్న శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారి ఆలయంలో నూతన గోదాదేవి సమేత రంగనాథ స్వామి దేవతామూర్తుల విగ్రహాలకు శాస్త్రయుక్తంగా సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఆదివారం నిర్వహించారు దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరినది తీరాన పరమ శివ నందీశ్వరుడి ఆస్థానం చెరువులో ఉన్న శ్రీ శ్రీ ఆత్మరామచంద్రస్వామి వారి ఆలయంలో ఆగస్టు 17 వ తేదీన గ్రామం లోకి నూతన దేవత మూర్తుల విగ్రహాలు అంగరంగ వైభవంగా ఊరేగింపుతో ఆలయ ప్రాంగణం లోకి ప్రవేశించాయి దేవతా మూర్తులైన గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారు భక్తుల సమక్షంలో వేద పండితులు కొంపల్లి సత్యనారాయణ మంత్రోచ్ఛారణల నడుమ స్వామి అమ్మవారికి ధాన్యాధి వాసం నిర్వహించారు విజయవాడ వాస్తవ్యులు దల్లి సాయి దుర్గా ప్రసాద్ రెడ్డి సుజాత రెడ్డి,ల దంపతులు వారి కుమారులు అరుణ్ రెడ్డి, కుమార్తె తేజస్వి కుటుంబ సభ్యులు ఇచ్చిన 42000/ రూపాయల ఆర్థిక సహాయంతో భక్తుల విరాళాలతో కొనుగోలు చేసిన దేవతామూర్తులైన గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారు ఆది వారం శ్రావణ మాసం ఏకాదశి నాడు ఉదయం 8.30 నిమిషాల నుండి శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారికి నిండు నీళ్లలో జలాధి వాసం నిండు పుష్పాలతో పుష్పాభి వాసం చేసి తదుపరి భద్రాచలం వాస్తవ్యులు దల్లి ఆనంద్ ప్రభాకర్ రెడ్డి శివలీలా దంపతులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని అలంకరించారు తదుపరి భక్తులకు దర్శనమిచ్చారు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారికి సంప్రోక్షణ అర్చన కుంకుమపూజ హోమ కార్యక్రమం నిర్వహించారు నూతన గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారి దేవతామూర్తుల విగ్రహాలు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించి ఆలయ ప్రాంగణంలో భక్తుల దర్శనార్థం ఉంచారు మధ్యాహ్నా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం మేళా తాళాలతో డప్పు వాయిద్యాలతో బాణా సంచాలతో గ్రామంలో దుమ్ముగూడెం గ్రామంలోని పురవీధుల్లో స్వామివారిని అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు పిల్లలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట పంచాయతీలో నూతన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు

బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 23.



బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీలో కొమరం భీమ్ కాలనీ ప్రజల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. ఇల్లందు హైవే రోడ్డు నుంచి ఎట్టి కోటయ్య ఇంటి వరకు జూగా స్కీమ్ ద్వారా నూతన విద్యుత్ స్తంభాలు ఇల్లందు శాసనసభ్యులు పోరం కనకయ్య సహకారంతో మంజూరయ్యాయి. ఆదివారం మంజూరైన విద్యుత్ స్తంభాలను సంబంధిత అధికారులు సిబ్బంది కొమరం భీమ్ కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను, ఎన్నికల హామీలను అమలు చేస్తున్న సర్పంచ్ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి రావి వీరభద్ర రావు, దనసరి వీరభద్రం, చల్లా సురేష్, రాము, ఇస్మాయిల్, ఎట్టి కోటయ్య, పెనుగొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి పరిశ్రమలు దోహదం

**-అనంతాద్రి రైస్‌మిల్ ప్రారంభం**

మరిపెడ, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మరిపెడ మండలం ధర్మారం గ్రామంలో ఎడమకంటి రవి నూతనంగా ఏర్పాటు చేసిన అనంతాద్రి రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రైస్ మిల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రైస్ మిల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతనంగా ప్రారంభమైన పరిశ్రమ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం రైస్ మిల్ నిర్వాహకులతో పాటు స్థానికులతో వారు మాట్లాడారు.




## స్నేహమంటే ఇదేరా !!

**టెన్త్ క్లాస్ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం**

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాత వార్త:



తమతో కలిసి చదువుకున్న మిత్రుడు మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులకు రూ.90 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేసి ఔదార్యం చాటుకున్నారు తోటి స్నేహితులు. ఖమ్మం నగరంలోని రిక్కాబ్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (19992000,బ్యాచ్) టెన్త్ క్లాస్‌వరకు తమతో కలిసి చదువుకున్న దండు రామకృష్ణ(38) ఇటీవల షుగర్ లెవల్స్ ఎక్కువయ్యి గుండె పోటు తో హఠాన్మరణం చెందారు. తోటి స్నేహితుడి హఠాన్మరణం తెలుసుకున్న స్నేహితులువాట్సాప్ గ్రూప్ లో స్నేహితులందరూ కలిసినిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని నిశ్చయించుకున్నారు. స్నేహితుల ద్వారా రూ.90 వేలు సేకరించారు. సేకరించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారంహైద్రాబాద్ వెళ్లిన ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో షేక్. మదార్(మాజీ సైనికుడు), మోగిలి శ్రీనివాసరావు, గుజ్జులూరి ఉప్పలయ్య(కోర్ట్ ఉద్యోగి), నల్లూరి భాస్కర్(డిఫెన్స్ ఉద్యోగి), పేరబోయిన తిరుపతి రావు, ఎర్రగాని రఘు తదితరులు ఉన్నారు.

## వ్యాసరచన విజేతలకు బహుమతుల ప్రధానం

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాత వార్త:



"స్వరాష్ట్రంలో స్వయంపాలన" ఆచార్య జయశంకర్ భావజాలం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. ములక సురేష్ టాస్క్. అధ్వర్యం లో ప్రొఫెసర్ జయ శంకర్ జన్మదినోత్సవం సందర్భంగానిర్వహించిన వ్యాసరచన పోటీలలో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ముఖ్య అతిథిగా కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం , టీఈఈఏ సభ్యులు ఎం.రాధా కృష్ణ, బి బాబు , జి మధు తాడితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 23)



దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట గ్రామపంచాయతీ సర్పంచ్ కంగాల నాగయ్య మాతృమూర్తి ముత్యాలక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ముత్యాలక్క దశదినకర్మకు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ముత్యాలక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముగ్గం వీరభద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజా శ్రీనివాసరావు పూజారి సూర్యచంద్రరావు వీరమాచినేని సునీల్ మోతుకూరి శ్రీకాంత్ కొండపల్లి నరేంద్ర బుర్రం మానేశ్వరరావు తెల్లం రామకృష్ణ మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు సర్పంచ్ లు కల్లూరి ఆదినారాయణ మట్టా వెంకటేశ్వరరావు పొడియం సుబ్బారావు తునికి జయరావు శ్యామల రవి వర్మ కుర్సం రవి తదితరులు పాల్గొన్నారు




## కుంగ్ ఫు తో ఉజ్వల భవిష్యత్తు

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 23 ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదువుతో పాటు కుంగ్ ఫు క్రీడ వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో శావలిన్ లోహాన్ కుంగ్ ఫు ఫౌండర్ బానోత్ సాగర్ మాస్టర్ శిక్షణలో శిక్షణ పొందిన బాల, బాలికలు, యువకులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామేష్ అర్హత సాధించిన వారికి ఎల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, బ్లాక్ బెల్ట్ లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోని కొన్ని చిన్న దేశాల పేర్లను సైతం గుర్తు పెట్టుకోవటానికి అక్కడి ప్రజలు క్రీడల్లో రాణించడమే కారణమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లోను ప్రోత్సహించాలని కోరారు. ఏషియన్ గేమ్స్ లో కూడా వూషూ ద్వారా కుంగ్ ఫు క్రీడ వున్నందున క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.అమర్ సింగ్, సీనియర్ మాస్టర్స్ ఎల్.ఆదినారాయణ, పి.కాశీ హుస్సేన్, ఎ.రాంబాబు, జి.రాంబాబు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ రాజా, కె.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రదర్ రాజశేఖర్ రెడ్డి కి అరుదైన గౌరవం

### డా. ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ అవార్డు ప్రధానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 23 ప్రభాతవార్త:**




కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ అవార్డు లభించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్య పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, విద్యార్థుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు. బ్రదర్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం వంటి లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ, ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్రదర్ రాజశేఖర్ రెడ్డికి పాఠశాల కుటుంబం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ మరిన్ని ప్రతిష్ఠాత్మక విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## దారా భారతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మున్సిపల్ చైర్మన్ మోహన్

**కల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త**



ఇటీవల కల్లూరు కాంగ్రెస్ నాయకులు, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగా మాతృ మూర్తి ఇటీవల పరమపదించగా ఆదివారం దశదినకర్మ సందర్భంగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ధారా భారతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుమారులు రంగా, రమేష్, శ్రీను, మనువడు రాజీవ్ , కుటుంబ సభ్యులకీ ఆదేవుడు మనోధైరం కలిగించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ , ధరవత్ రవికుమార్, వాసు, రాస్కో సాంబ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మలు కన్న అమ్మ అమ్మవారి దీవెనలే మనందరికీ మార్గదర్శకం

### డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మవారి దీవెనలే మనందరికీ మార్గదర్శకమని డీ.సీ.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెం లక్ష్మీ ్మదేవిపల్లి మండలం బంగ్లోస్ ఏరియా, సెంట్రల్ పార్క్ దగ్గర గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో ఆదివారం శ్రావణ మాస బోనాల జాతర మహోత్సవం నిర్వహించారు. బోనాల జాతర మహోత్సవంలో కొత్వాల, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అమ్మవారు ఎంతో మహత్యం గల తల్లి అని అన్నారు అమ్మవారి ఆశీస్సులే శ్రీరామరక్ష అని కొత్వాల అన్నారు.

**బోనమెత్తిన కొత్వాల దంపతులు:**

పోచమ్మ తల్లి బోనాల్లో భాగంగా కొత్తగూడెంలో జరిగిన పోచమ్మతల్లి బోనాల్లో కొత్వాల, విమలాదేవిలు బోనమెత్తుకొని, ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కళాకారులు, విచిత్ర వేషధారణలతో కొత్వాల నృత్యాలు చేశారు. వారితో ఆడి పాడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త పల్లా రాజనర్సు, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దర్శనంతో పులకించిన భక్తులు

### ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం

**పాల్వంచ,ఆగష్టు 23,ప్రభాత వార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలలతో పాటు పరిసర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది.భక్తులు తమ కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించగా,అనేక మంది భక్తులు అన్నప్రాశనలు,వాహన పూజలు,తలనీలాల సమర్పణ,ఒడిబియ్యం,చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించి అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శనానికి క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాద వితరణ,మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పర్యవేక్షి ంచారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు వైభవంగా

**పాల్వంచ,ఆగస్టు 23,ప్రభాత వార్త:**



పట్టణ పరిధిలోని గాంధీనగర్ 44వ డివిజన్‌లో 1951 సంవత్సరంలో పెద్ద పాల చెట్టు కింద ప్రతిష్ఠించబడిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం లో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న శ్రావణమాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 11వ రోజు,రెండో ఆదివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గడ్డం భాస్కర్ దాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు జరగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు పొంగలి, బోనాలు, కోడిపుంజులను సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు,44వ డివిజన్ రీసం శెట్టి విశ్వేశ్వర్‌ఝాన్సీ దంపతులు,కొమ్మార్పు ఆదం దంపతులు ,కేసుపాక వెంకటేశ్వర్లు, ఒట్టికోట సుధాకర్ దంపతులు,బుడగం హరీష్ దంపతులు,వెచ్చర్ల సత్యనారాయణ దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**పాల్వంచ,ఆగస్టు 23,ప్రభాత వార్త:**



పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు (హేమ్లా తండా)లో ఆదివారం ఆరాధ్య గ్రామదేవతకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఉదయం నుంచే మహిళలు,యువతులు తలస్నానాలు చేసి,సంప్రదాయ దుస్తుల్లో బోనం కుండలను సిద్ధం చేసి గ్రామంలోని దేవతామూర్తులకు నైవేద్యాలు సమర్పించారు.అనంతరం డప్పు వాయిద్యాల నడుమ భక్తిగీతాలతో ఊరేగింపుగా గ్రామదేవత ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.బంజారా సంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండాలని,గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా,సుఖశాంతులతో,పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని గ్రామదేవతను వేడుకుంటూ బోనాల పండుగను నిర్వహిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామంలో అంటువ్యాధులు,అనారోగ్యాలు దరిచేరకుండా అందరినీ కాపాడాలని అమ్మవారిని ప్రార్థించారు.సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా తమ పూర్వీకుల ఆచార సంప్రదాయాలను మరువకుండా నేటి తరం యువత కూడా ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఇలాంటి సంప్రదాయాలు మానవ సంబంధాలు, కుటుంబ బాంధవ్యాలను మరింత బలోపేతం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ పెద్దలు అజ్మీర రమేష్ నాయక్,శ్రీను నాయక్,ఝాన్సీ,దేవిప్రియ,శ్రీహరి నాయక్,రాజేష్ నాయక్,తేజ,మధు నాయక్,తేజావత్ రవి నాయక్, ధనుశ్రీ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సేవాలాల్ సేన నూతన కమిటీ ఎన్నిక : అధ్యక్షునిగా గంగావత్ నవీన్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 23:**



జూలూరుపాడు మండల సేవాలాల్ సేన నూతన కమిటీ ఎన్నిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా నరసింహారావు సమక్షంలో ఆదివారం జరిగింది. గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష ్యంగా సేవాలాల్ సేన మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అధ్యక్షునిగా గంగావత్ నవీన్, ఉపాధ్యక్షునిగా రత్న నాయక్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు దుర్గా ప్రసాద్, కార్యదర్శిగా బోడా హరిబాబు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాజారామ్ ఎన్నికైనట్లు ప్రకటించి, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు గిరిజనుల సమస్యల పరిష్కారానికి, సేవాలాల్ సేన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఖమ్మం జిల్లా కన్వీనర్ భుక్యా వినోద్ కుమార్ రాథోడ్, కొణిజర్ల మండల అధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మేరమా యాడి ఆరాధన వేడుకలు

ౕమధిర ఆగస్టు 23 ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమా యాడి ఆరాధన ఉత్సవాలు ఆదివారం మండలంలో బంజారా లు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో తండా వాసులు సంతు సేవాలాల్ చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలను హోమాలను నిర్వహించి సాంప్రదాయ రీతిలో హోమ క్రతువును చేశారు. నెయ్యితో బియ్యం, పాయసం తదితర ప్రసాదాలను హోమాగ్నికి నైవేద్యంగా సమర్పించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యం, సుఖశాంతులు, పంటల సమృద్ధి, పశుసంపద అభివృద్ధి కలగాలని ప్రార్థించారు.



అలాగేబంజారా సంప్రదాయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన మేరమా యాడికి తండా ప్రజలు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఆచార సంప్రదాయం ప్రకారం మేకలను బలి సమర్పించి, అనంతరం ప్రసాదంగా స్వీకరించారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక గురువుగా, మార్గదర్శకుడిగా, సన్మార్గం, సేవ, ఐక్యత, జీవుల పట్ల కరుణకు ప్రతీకగా భావిస్తారు. సేవాలాల్ మహారాజ్‌కు నిర్వహించే భోగ్-హోమ నైవేద్యం, మేరమా యాడికి నిర్వహించే సాంప్రదాయ ఆరాధన బంజారా సమాజంలోని ప్రత్యేక ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తండా నాయక్, కార్బారి, తండా పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామ బంజారా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అన్నదాతల నిరసన.........!

## అండర్ బ్రిడ్జి సాక్షిగా ఎమ్మెల్యే ఆదినారాయణ ను అడ్డుకున్న అన్నదాతలు, గ్రామస్తులు

## ఎమ్మెల్యే ఆదినారాయణను అడ్డుకుంటే కేసులు పెడతాం అంటూ అన్నదాతలను బెదిరిస్తున్న పోలీసులు

## సమస్యను ముందే పసిగట్టి మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే జారే జారుకున్నారు అంటూ ఆరోపణలు

చంద్రుగొండ, ప్రభాతవార్త

చంద్రుగొండ మండలంలోని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటన లో ఎమ్మెల్యే కు అన్నదాతల నిరసన సెగ తగిలింది వివరాల్లోనికి వెళ్తే.. చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అదితి గా వెళుతున్న సమయంలో ఆ గ్రామానికి చెందిన అన్నదాతలతో పాటు పలువురు గ్రామస్తులు రైల్వే అండర్ బ్రిడ్జి సాక్షి గా ఎమ్మెల్యే కాన్వాయి ఆపి రోడ్డుకి అడ్డంగా కూర్చొని సమస్యను పరిష్కరించాలని నిరసన తెలిపే అందుకు సిద్ధంగా ఉన్న అన్నదా తలను మరియు గ్రామస్తులను స్థానిక పోలీసు లు ఎమ్మెల్యే ఆదినారాయణను అడ్డుకుంటే మీపై కేసులు పెడతామని ముందుగానే బెదిరించినట్లు తెలుస్తోంది. దీంతో అన్నదాతల చేతులకు బేడీలేసిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంటుందని అన్నారు. ఎన్నో ఏళ్ల నాటి మా ఊరి అందరి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే ని అడిగేందుకు వస్తే మాపై కేసులు పెట్టి బేడీలు వేస్తామంటూ బెదిరిస్తారా అంటూ పలువురు అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఈలోగా ఘటన స్థలములో జరుగుతున్న సమాచారాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలుసుకొని ఆయనే తన కాన్వాయ్యి దిగి నిరసన కారుల వద్దకు వచ్చి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండలాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తున్నాను అంటూ ఎంపీలను మంత్రులను మండలంలో పర్యటించి పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారం భించిన మీకు మా గ్రామం నుండి చంద్రుగొండ వరకు రోడ్డు అద్వానంగా తయారయి కొన్ని సంవత్సరాల నుండి పలుమార్లు మీ దృష్టికి రోడ్డుతో పాటు అండర్ బ్రిడ్జి కింద మరమ్మతులు చేయించాలని పార్టీలకు అతీతంగా సమస్యను మి దృష్టికి తీసుకువచ్చిన ఏండ్లనాటి సమస్యను ఎన్నడూ పట్టించుకోన్న దాఖలాలు లేవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేసినారు. తమ గ్రామం నుండి చంద్రుగొండ వెళ్లే అందుకు మా గ్రామ ప్రజలు గృహినీలు మరియు గర్భిణీలు ప్రమాదాలు జరిగిన ఘటనలో గాయపడ్డ ఘటనలో ఎన్నో ఉన్నాయి మరి ముఖ్యముగా అన్నదాతలు తమ పొలాలకు వెళ్లే అందుకు అండర్ బ్రిడ్జి క్రింద మోకాళ్ళ లోతు నీళ్లలో నరకయాతన పడుతున్నామని అంటూ మా గ్రామానికి ఆనుకొని ఉన్న బెండలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఆ గ్రామాన్ని ఎంపిక చేసి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మీరు మా గ్రామ ప్రజల సమస్యను తీర్చకపోవడం మా అందరికి బాదేస్తుందని తెలిపానా......





అన్నదాతలతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చంద్రుగొండ నుండి గుర్రాయి గూడెం వరకు నూతన రోడ్డు నిర్మాణం తో పాటు మద్దుకూరు నుండి బెండలపాడు అదేవిధంగా గుర్రాయి గూడెం నుండి రావికంపాడు మరియు పోకల గూడెం వరకు ఉన్న బీటి రోడ్డును కూడా పూర్తిస్థాయిలో బీటీ రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు రైతులకు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటమే తన కర్తవ్యం అని తెలపడంతో పాటు త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో అన్నదాతలు గ్రామస్తులు నిరసన విరమించారు.

**మాయమాటలు చెప్పి జారుకోవటం కాదు అన్నదాతల సమస్యను పరిష్కరించాలి : రామారావు**

గతంలో చెప్పినట్లుగా మాయమాటలు చెప్పకుండా మండలంలో అభివృద్ధి చేస్తున్నాను అని తెలుపుతున్న జారే ఆదినారాయణ మా గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయాలని అదేవిధంగా మా అన్నదాతలు ఎన్నో ఏళ్ల నాటి సమస్య, చంద్రుగొండ నుండి గుర్రాయి గూడెం రోడ్డు నిర్మాణం త్వరలో చేపట్టాలి మరియు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సమస్యను పరిష్కరించాలి కోరినారు. మా రోడ్డు కాకుండా మండలంలో మరికొన్ని రోడ్లు కూడా మంజూర అయినాయి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మాయమాటలు చెప్పి జారే అక్కడ నుండి జారుకున్నాడని అన్నారు.

**ఎమ్మెల్యే జారేను అడ్డుకుంటే రైతులు అని కూడా చూడం మీపై కేసులు పెట్టి బేడీలు వేస్తాం అంటూ పోలీసులు బెదిరిస్తున్నారు : రైతు, సీతారామరెడ్డి**



మా గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఆపి శాంతియుతంగా నిరసన తెలిపే అందుకు ఉన్న అన్నదాతలను స్థానిక పోలీసులు భయాందోళనకు గురిచేస్తూ ఎమ్మెల్యే జారే ను అడ్డుకుంటే అన్నదాతల అని కూడా చూడకుండా మీ పై కేసులు పెట్టి బేడిలేస్తామంటూ బెదిరించనా పోలీసులకు అదే దీటుగా మాపై కేసులు పెడితే పెట్టండి బేడీలు ఏస్తే వెయ్యండి మేము ఎక్కడికి వెళ్లాలో అక్కడికె వెళ్తాం అన్నారు. అన్నదాతలకి బేడీ లేసిన ప్రభుత్వాలు కాలాలతోపాటు కలిసిపోయా కానరాకుండా పోయాయి అన్నారు. పోలీసులు కేసులు పెడితే పెట్టారు గాని మా ఊరు సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే ఆదినారాయణను వేడుకున్నాడు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు గ్రామస్తులు ఉప సర్పంచ్ శీలం రమేష్ రెడ్డి, చిట్లూరి రామారావు, శీలం సీతారామరెడ్డి, సలవాది రామారావు, దొడ్డపనేని చిన్న కృష్ణయ్య పెద్దిని సతీష్ వీరపనేని రమేష్ పాయం హనుమంతరావు మద్దిపాటి రత్తయ్య సలవాది నరసింహారావు కాక మల్లప్ప బొగ్గుల నిరంజన్ రెడ్డి జంగా శ్రీనివాసరెడ్డి కాకా వీరస్వామి పెద్దిని రాంబాబు వెంకటేష్ శ్రీను గోదా నవీన్ శ్రీను పెద్దిని రాములు కాకా సత్తి సురేష్




# సైబర్ నేరాలు డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తతగా ఉండాలి





మధిర ఆగస్టు 23 ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు డ్రగ్స్ వినియోగం పట్ల యువత విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మధిర పట్టణ ఎస్సై కిషోర్ కోరారు. ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన హాస్టల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్ప్రభావాలు, ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్ఐ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అతిథులుగా ఏఎస్సిడిఓ మధిర డివిజన్ అధికారి ఏ. గోపీచంద్ నాయక్ జూనియర్ కాలేజీ లెక్చరర్ కొండలరావు పాల్గొన్నారు. ఎస్సై కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఫోక్సో చట్టం విధివిధానాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోయాయని సైబర్ నేరాలు విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హాస్టల్ వసతులు ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి

మధిర ఆగస్టు 23 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పనపై దృష్టి సారించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని బిసి వసతి గృహాలను క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు తాగునీటి వసతి తదితర సమస్యలు తాత్కాలికమైనప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ బిల్లు చేయాలని, హాస్టల్లో పరుపులు, బెడ్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కిటికీలు సరైన జాలీలు లేక దోమల పెరిగి విద్యార్థులు ఆరోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. కొన్ని వసతి గృహాలలో రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడం వలన విద్యార్థులకు పర్యవేక్షణ వసతుల కల్పన పై తీవ్ర ప్రభావం పడుతున్నదని తక్షణమే ప్రతి వసతిగృహానికి సంబంధించి సంక్షేమ అధికారులను నియమించడంతో పాటు వసతి గృహాల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేపట్టాల్సిన బాధ్యతను అధికారులు గుర్తించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వసతి గృహాల క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా విద్యార్థులు వెల్లడించిన సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పరిష్కారానికి రక్షణ చర్యలు చేపట్టకుంటే విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాలను చేపడతామని లక్ష్మణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మధిర మండలం నాయకులు అశోక్ అక్బర్ జస్వంత్ శశి వర్ధన్ సాయి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల చెరువు తూములు తీయొద్దు

**. ఆయకట్టు రైతులను నష్ట పరచొద్దు**

**రామచంద్రాపురం రైతుల విజ్ఞప్తి.**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 23:**



తుమ్మల చెరువు తూములు తెరిచి నీటిని వదలవద్దని,ఇప్పుడు వరి సాగుతో రైతులకు దిగుబడులు రాక తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని,కాబట్టి ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఇరిగేషన్ అధికారులకు రామచంద్రాపురం రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తో వర్షాలు పడవని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పున్నారని,జిల్లా కలెక్టర్ కూడ నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలు రైతులు వేసి ఇబ్బందుల పాలు కావొద్దని,మెరక పంటలు వేసుకోవాలని సూచించారని,వ్యవసాయ అధికారులు కూడా ఈ సమయంలో ఖరీఫ్ వరి సాగు శ్రేయస్కరం కాదని క్షేత్రస్థాయి పర్యటనలతో రైతుల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు.మారెళ్ల పాడు నుండి నీళ్లు తుమ్మల చెరువుకు ఎప్పుడు అందుతాయో అధికారులు చెప్పలేని పరిస్థితి లో ఉన్నారని,తుమ్మల చెరువులో అతి తక్కువ గా ఉన్న నీటిని తీసి రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఈ సందర్భంగా మెరక పంటలకు సబ్సిడీ తో విత్తనాలు అందించాలని రైతులు కోరుతున్నారు.తుమ్మల చెరువు తూములు లేపవద్దని రామచంద్ర పురం గ్రామ ఆయకట్టు రైతులంత ముక్త కంఠం తో విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో రైతు లు మాసిరెడ్డి వెంకటరెడ్డి,బద్దం శంబిరెడ్డి,మొగిళ్ళ వీరారెడ్డి, వెంగళ సోమిరెడ్డి,బొక్క రవి, తూము వెంకన్న,బద్దం ప్రభాకర్,బద్ది రాములు బద్దం సత్తిరెడ్డి,బద్దం నారాయణ యానాల నరసింహారెడ్డి,మద్ది క్రిష్ణ రెడ్డి,వెంగళ సత్తిరెడ్డి, కొప్పుల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 23:**



అశ్వాపురం మండల కేంద్రమైన ఎస్సీ కాలనీలో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచే మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించేందుకు సిద్ధమయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పురవీధుల గుండా డప్పు వాయిద్యాల నడుమ బోనాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. యువకులు డప్పు చప్పుళ్లకు అనుగుణంగా ఆటపాటలతో సందడి చేస్తూ నృత్యాలు చేశారు. మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు.చిన్నారులు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.భక్తుల సందడితో ఎస్సీ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

## లిటిల్ కాజ్ సొసైటీ సేవా కార్యక్రమాలు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 23:**



అశ్వాపురం మండలంలోని రామ్‌నగర్,కుమ్మరిగూడెం గ్రామాల్లో లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో స్నేహపూర్వకంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అవసరమైన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్థులతో మమేకమై,కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.గ్రామస్థులతో మాట్లాడి వారి రోజువారీ అవసరాలు, సమస్యలను తెలుసుకుని, తమ వంతు సహాయం అందించేందుకు లిటిల్ కాజ్ సొసైటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, కోఆర్డినేటర్ పడిగ నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లోని కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్య, ఆరోగ్యం, అవగాహన మరియు మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు కృషి చేస్తామని లిటిల్ కాజ్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

## ఊట్కూర్ లో దోమల నివారణకు ఫాగింగ్

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ఆదివారం రాత్రి దోమల నివారణకు సర్పంచ్ ఈసం హనుమంతరావు, ఉప సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల బెడద నివారణకు, ప్రజారోగ్య పరిరక్షణ కొరకు వారు ఫాగింగ్ నిర్వహించా రు.ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతరావు, ఉప సర్పంచ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఏపూరి ఉపేందర్, పోలేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మాయాజాలంలో పడి మోసపోకండి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 23:**




సోషల్ మీడియా మాయాజాలంలో పడి మోసపోవద్దని,ముఖ్యంగా టీనేజీ వయసులో ఉన్న యువతులు, విద్యార్థినిలు చాలా అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం సిఐ సిహెచ్ ఎల్లయ్య సూచించారు.సోషల్ మీడియాలో గుర్తుతెలియని వ్యక్తుల పరిచయాలను నమ్మి స్నేహం పేరుతో చివరకు వేధింపుల బారిన పడుతున్న ఎన్నో కేసులను నిత్యం చూస్తున్నామన్నారు. చిన్న వయసులోనే ఇలాంటి ట్రాప్‌లలో పడితే మీతో పాటు మీ తల్లిదండ్రులు, గురువులు ఎంతో మానసిక క్షోభను అనుభవించాల్సి వస్తుందని,సాంకేతికతను మీ చదువు, భవిష్యత్తు కోసమే ఉపయోగించుకోవాలని సోషల్ మీడియాకు బానిసలు కావద్దని,మంచి చెడులను గుర్తించే పరిపక్వత వచ్చేంతవరకు ఈ ఆన్‌లైన్ వ్యామోహాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.




## అడిషనల్ డీ ఎంఅండ్ హెచ్ వో డాక్టర్ సైదులు పర్యటన



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23:**

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన రేగులగండిలో శనివారం అడిషనల్ డీ ఎం అండ్ హెచ్ వో డాక్టర్ సైదులు పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న జ్వర సర్వేను పరిశీలించిన ఆయన, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం (హెల్త్ క్యాంప్) నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాదేవి, ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, పీహెచ్‌ఎన్ సత్తెమ్మ, ఎస్‌యూఓ వీరాస్వామి, సూపర్‌వైజర్లు జానకి, రాంప్రసాద్, కృష్ణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత పింఛను దరఖాస్తులకు ఆహ్వానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23:**

మణుగూరు మండల పరిధిలోని ఒంటరి, వితంతు మహిళలు, కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, మానసిక వికలాంగులు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మణుగూరు ఎంపీడీఓ శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధులు మినహాయించి, మిగిలిన అర్హులైన వర్గాల వారు తమ దరఖాస్తులను ఈ నెల 31 లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లేదా ఎంపీడీఓ ఆఫీసులో అందజేయాలని ఆయన కోరారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## జివో నెం.97 ను రద్దు చేయాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 23:**



తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను శక్తి లో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం పునరాలోచించాలని,జివో నెంబర్ 97 ను రద్దు చేయాలని మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ కోరారు.పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలో సాంకేతిక నైపుణ్యాలు పొందడంతో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సాధించి త్వరగా జీవితంలో స్థిరపడే అవకాశం ఉందన్నారు. అలాగే డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు, వారి విద్యా మరియు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని జీవో 97ను పునఃపరిశీలించి, పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయకుండా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెట్టి సురేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల భాస్కర్, కరకపల్లి డేవిడ్, ధ్రువ కుమార్ ,చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## మండలానికి 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంకుడు గుంతలు మంజూరు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంటింటా ఇంకుడు గుంతలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ శనివారం తెలిపారు. 113 సోఫిట్లు, 60 కమ్యూనిటీ సోఫిట్ లు మంజూరైనట్టు తెలిపారు. ఆయా పనులను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన చేపట్టి పనులను వేగవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ విషయంలో ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి అ న్నారు. మురికి కాలువలు చివర నీళ్లు నిలిచి ఉన్న దగ్గర సోఫిట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ కేశవరావు, ఏవో బి. తారా దేవి, ఏపీవో అద్దం కి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు



**ఇల్లందు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ 22వ వార్డు వినోబాభావే కాలనీలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక



పూజలు నిర్వహించగా, మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి కుటుంబాల సుఖశాంతి, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, కుల కమిటీ పెద్దలు ఆలేటి కిరణ్ కుమార్, నాయిని కృష్ణ, మాజీ కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్, ఆలేటి చిన్ని, కడారి నటరాజ్, ఎల్లయ్య, లక్ష్మయ్య, శీను, రమేష్, బసిక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**.రుద్రంగి ప్రభాత వార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రంగి మండల కేంద్రంలోని ఒక కుటుంబం కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వెళ్తుండగా లింగంపేట శివారులో గల పెద్దమ్మ ఆలయ మూల మలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళిన సంఘటనలో మహిళ మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు కారులో చందూర్తిలో జరిగే వివాహ వేడుకలకు వేళ్తుండగా లింగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో చిన్నారితో సహా ఐదుగురికి తీవ్ర గాయలవ్వండంతో 108 అంబులెన్సు సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ముగిసిన తీజ్ పండుగ



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీ పరిధిలోని బడితండాలో బంజారా సంప్రదాయ తీజ్ పండుగ ఆదివారం ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమంతో ప్రశాంతంగా ముగిశాయి. తీజ్ పండుగ సందర్భంగా పెళ్లి కాని యువతులు తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, మంచి జీవిత భాగస్వామి లభించాలని, కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గుగులోత్ బిచ్చ, గుగులోత్ రాంచంద్, పకీరా, బద్రు, లింగ, చిన్న, హచ్చ, ఆఖ్య, బింజీ, వెంకట్రాం, సక్రం, బాలు, రామ, మంగు, శివతో పాటు తండా నాయకులు మాలు, మోతీలాల్, వార్డు సభ్యుడు గుగులోత్ శ్రీను, శంకర్, దేవా, లక్ష్మణ్, శివ, మంగీలాల్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు రైల్వే పునరుద్ధరణకు బీఆర్ఎస్ మద్దతు



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ఇల్లందులో రైల్వే సేవలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కంచర్ల శ్రీనివాస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బీఆర్ఎస్ ఇల్లందు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లందు ప్రజలకు రైల్వే సేవలు అత్యంత అవసరమని, రైల్వే రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రాంత అభివృద్ధి, రవాణా సౌకర్యాల కోసం రైల్వే సేవలను వెంటనే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖను డిమాండ్ చేశారు. ఇల్లందు రైల్వే పునరుద్ధరణ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.




## లచ్చగూడెం గడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డి చెరువును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు గడ్డి చెరువులో నీరు లేకపోవడం రైతులు తమ ఆవేదనను ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో రైతు సమస్యలను స్పందించి సింగరేణి జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య తో కలిసి చెరువును పరిశీలించారు ఓసీలో ఉన్న నీటిని గడ్డి చెరువు కు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ స్థానిక సర్పంచ్ ఎదలపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## పెళ్లికి పుస్తె మట్టేల పంపిణీ

**చందుర్తి : ప్రభాతవార్త**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన సంఘవి అనే నిరుపేద యువతి పెళ్లికి చందుర్తి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేశారు. సంఘవి తల్లిదండ్రులు మృతి చెందగా నిరుపేద పెళ్లికి చేయూతన ఇవ్వాలనే ఉద్దేశంతో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు రాజూరి రవీందర్, మెంగని రాజేశం, మర్రి శ్రీనివాస్, చిలుక భూమేష్, కనకయ్య పాల్గొన్నారు,

# బాల్యం బరువెక్కింది...పుస్తకాల పురుగులుగా మారుతున్న చిన్నారులు!

**ఆటలు,పాటలు మరచిపోయి...**
**పుస్తకాల భారంతో నలిగిపోతున్న బాల్యం**
**ఎల్‌కేజీ నుంచే ర్యాంకుల పోటీ...**
**బాల్యం కోల్పోతున్న చిన్నారులు చదువు పేరుతో బాల్యాన్ని భారంగా మార్చేస్తున్న విద్యా వ్యవ ఆటలకు దూరం...మానసిక ఒత్తిడికి దగ్గరవుతున్న పిల్లలు**

**పాల్వంచ, ఆగస్టు 23,ప్రభాత వార్త:**

ఒకప్పుడు బాల్యం అంటే ఆటలు, పాటలు,స్నేహితులతో సందడి, ప్రకృతి ఒడిలో ఆనందంగా గడిపే రోజులు.కానీ నేటి పరిస్థితి పూర్తిగా మారిపోయింది.తెల్లవారుజాము నుంచే స్కూల్, సాయంత్రం ట్యూషన్లు, రాత్రివరకు హోంవర్క్‌లతో చిన్నారుల జీవితం పుస్తకాలకే పరిమితమవుతోంది. చదువు పేరుతో వారి బాల్యాన్ని భారంగా మార్చేస్తున్న విద్యా వ్యవస్థపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు, మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాల్యం బరువెక్కుతోందిఎల్‌కేజీ, యూకేజీ నుంచే భారీ బ్యాగులు, పలు సబ్జెక్టులు, పరీక్షలు, ర్యాంకుల పోటీ మొదలవుతోంది. ఆటలకు, విశ్రాంతికి, కుటుంబంతో గడిపే సమయానికి అవకాశం లేకుండా పోతోంది. చదువులో ముందుండాలనే ఒత్తిడి పిల్లల్లో భయం, ఆందోళన, మానసిక ఒత్తిడిని పెంచుతోంది.ఆటలకు దూరమవుతున్న చిన్నారులుశారీరక, మానసిక వికాసానికి ఆటలు ఎంతో అవసరం. కానీ ప్రస్తుత విద్యా విధానంలో ఆటల సమయం తగ్గిపోతోంది. పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, ఆన్‌లైన్ తరగతుల మధ్య పిల్లలు మైదానాలకు దూరమవుతున్నారు. దీంతో శారీరక దృఢత్వంతో పాటు సామాజిక నైపుణ్యాలు కూడా దెబ్బతింటున్నాయని నిపుణులు చెబుతున్నారు.ర్యాంకుల కోసం పరుగులుప్రస్తుతం విద్యార్థి ప్రతిభను మార్కులు, ర్యాంకులతోనే కొలుస్తున్నారు. దీంతో సృజనాత్మకత, కళలు, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలు వెనుకబడుతున్నాయి. “మార్కులు తెచ్చే యంత్రాలుగా కాకుండా, విలువలతో కూడిన వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది“ అని విద్యావేత్తలు సూచిస్తున్నారు.తల్లిదండ్రుల పాత్ర కీలకంతమ పిల్లలు అందరికంటే ముందుండాలని భావించే తల్లిదండ్రులు తెలియకుండానే వారిపై అధిక ఒత్తిడి పెడుతున్నారు. ప్రతి చిన్నారిలో ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని గుర్తించి, వారి ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.మారాల్సిన విద్యా విధానంవిద్య అనేది కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకుండా జీవిత నైపుణ్యాలను పెంపొందించేలా ఉండాలి. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, కళలు, నైతిక విలువలు, సృజనాత్మక కార్యకలాపాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. పిల్లల బాల్యాన్ని కాపాడేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.ముగింపుబాల్యం జీవితంలో తిరిగి రాని అమూల్యమైన దశ. ఆ బాల్యాన్ని పుస్తకాల భారం, మార్కుల పోటీతో నలిపేయకుండా... ఆనందం, ఆటలు, అనుభవాలు, విలువలతో నింపడం సమాజం, తల్లిదండ్రులు, విద్యాసంస్థలందరి బాధ్యత. “చదువు జీవితానికి పునాది కావాలి... బాల్యానికి భారం కాకూడదు“ అనే భావనతో విద్యా విధానం ముందుకు సాగితేనే భావి తరాలు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదుగుతాయి. ఐఫోన్ మోజు.. బాల్యాన్ని బలితీస్తుందా?రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న ఓ విషాద సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఐఫోన్ కొనివ్వాలని తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చిన ఓ విద్యార్థి, తన కోరిక నెరవేరకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సమాజాన్ని కలచివేసింది. ఈ ఘటనతో పిల్లల్లో పెరుగుతున్న ఖరీదైన గ్యాడ్జెట్ల మోజు, తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి, సోషల్ మీడియా ప్రభావంపై మరోసారి చర్చ మొదలైంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం, సోషల్ మీడియాలో కనిపించే జీవనశైలి, స్నేహితుల వద్ద ఉన్న ఖరీదైన మొబైల్ ఫోన్లను చూసి విద్యార్థులు వాటిని తప్పనిసరిగా కలిగి ఉండాలనే భావనకు లోనవుతున్నారు. దీంతో తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచడం, కోరిక నెరవేరనప్పుడు తీవ్ర నిరాశకు గురికావడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి.మనోవైద్యులు చెబుతున్నదేమిటంటే, పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడపడం, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, అవసరాలు-ఆశల మధ్య తేడాను వివరించడం చాలా అవసరం. అదే సమయంలో పాఠశాలలు కూడా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, డిజిటల్ వినియోగం, జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నారు.ఈ విషాద ఘటన కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం కలిసి పిల్లల మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. ఖరీదైన వస్తువుల కంటే పిల్లల ప్రాణాలు, వారి మానసిక స్థైర్యమే అమూల్యమనే సందేశాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేరు సంఘం కృతజ్ఞతలు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్మపేట మేరు సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం దమ్మపేట మేరు సంఘ మండల అధ్యక్షుడు రావెల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వము కూడా మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని, తెలంగాణ రాష్ట్రంలో చేతివృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మీరు కులస్తులకు జీవనోపాధి



కల్పించాలని ఉద్దేశంతో కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు అందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మేరు కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గట్ల నాగరాజు, సర్వేశ్వరావు శ్రీను, నిమ్మల వెంకటేశ్వరరావు, గవరయ్య, వెంకటరత్నం, తాతారావు, కుమారస్వామి, పృధ్వి, రాఘవులు, రాంబాబు, రామకృష్ణ, రాజారావు తదితర మేరు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌కు భారీగా తరలిన సీపీఎస్ ఉద్యోగులు

**పాల్వంచ, ఆగస్టు 23, ప్రభాత వార్త :**




సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుంచి సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు .టీఎస్‌సీపీఎస్ఈయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెండు బస్సులతో పాటు కార్లలో ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా తుక్కాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.6 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్ విధానంలో ఉన్నారని తెలిపారు.25 నుంచి 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పాత పెన్షన్ సౌకర్యం లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచినా ఆ హామీ అమలుపై చర్యలు చేపట్టకపోవడంతో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.సీపీఎస్ రద్దు కోసం టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో జూలై 11న భద్రాచలం నుంచి ప్రారంభమైన జనజాగరణ బస్సు యాత్ర 33 జిల్లాల్లో 42 రోజుల పాటు కొనసాగిందని తెలిపారు.ఈ యాత్రలో సుమారు 100 మంది ఎమ్మెల్యేలు,మంత్రులను కలిసి సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. జనజాగరణ యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో లక్ష మంది సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులతో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,రాష్ట్ర ఐటీ సెల్ కార్యదర్శి గోరంట్ల సురేష్,జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ,జిల్లా, మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాంబాబు ,భిక్షం, మురళి,మహిళా ఉద్యోగులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుంగ్ ఫు తో ఉజ్వల భవిష్యత్తు

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**చుంచుపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదువుతో పాటు కుంగ్ ఫు క్రీడ వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో శావలిన్ లోహాన్ కుంగ్ ఫు ఫౌండర్ బానోత్ సాగర్ మాస్టర్ శిక్షణలో శిక్షణ పొందిన బాల, బాలికలు, యువకులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామేష్ అర్హత సాధించిన వారికి ఎల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, బ్లాక్ బెల్ట్ లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోని కొన్ని చిన్న దేశాల పేర్లను సైతం గుర్తు పెట్టుకోవటానికి అక్కడి ప్రజలు క్రీడల్లో రాణించడమే కారణమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లోను ప్రోత్సహించాలని కోరారు. ఏషియన్ గేమ్స్ లో కూడా వూషూ ద్వారా కుంగ్ ఫు క్రీడ వున్నందున క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.అమర్ సింగ్, సీనియర్ మాస్టర్స్ ఎల్.ఆదినారాయణ, పి.కాశీ హుస్సేన్, ఎ.రాంబాబు, జి.రాంబాబు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ రాజా, కె.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




# సామాజిక చైతన్య నాటకోత్సవాలకు ఆహ్వానం

**రుద్రంపూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో, సింగరేణి యాజమాన్యం సౌజన్యంతో ఈ నెల 25, 26 తేదీల్లో గౌతమ్‌పూర్ కమ్యూనిటీ హాల్‌లో సామాజిక చైతన్య నాటకోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25న 'సంఘం చరణం గచ్ఛామి', 26న 'సత్యశోధన' నాటకాలను ప్రదర్శించనున్నారు. స్వాతంత్ర్యానికి ముందు బడుగు, బలహీన వర్గాల జీవన పరిస్థితులు, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలు సామాజిక, మహిళా విద్య కోసం చేసిన పోరాటాలను నాటకాల ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించనున్నారు. రుద్రంపూర్, ధన్‌బాద్, గౌతమ్‌పూర్, తిలక్‌నగర్, మిలీనియం క్వార్టర్స్ ప్రజలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నాటకాలను వీక్షి ంచాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మంద హనుమంతు, బీసీ ఓబీసీ నాయకులు సకినాల సమ్మయ్య తదితరులు ఆహ్వానం పలికారు.




# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

## కల్లూరు ఆర్డీవో, ఐఏఎస్ అధికారి అజయ్ యాదవ్‌కు ఘన సన్మానం

**కల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఐఏఎస్ అజయ్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఐఏఎస్ అజయ్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషిని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఉప్పు హనుమంతు,కల్లూరు టౌన్ అధ్యక్షులు బయ్యారపు నరింద్ర, జిల్లాఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాసరావు,యువజన సంఘంసత్తుపల్లినియోజకవర్గ అధ్యక్షులు కోమటితిరుమల రావు, పెనుబల్లి మండల అధ్యక్షులు కర్రి కమలాకర్, కల్లూరుమండలప్రధానకార్యదర్శివెంకటాచారి,బాలకృష్ణ, బొడ్డు కృష్ణ, బాజీ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపులేటి సావిత్రమ్మ కు నివాళి అర్పించిన కల్లూరు మున్సిపల్ చైర్మన్

**కల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజార కు చెందిన కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్మా తృమూర్తి కీ. శే. సావిత్రమ్మ వృద్ధాప్య సమస్యలతో పరమపదించడంతో ఆమె పార్థివ దేహానికి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ పుష్పాంజలి ఘటించి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, ధరవత్ రవికుమార్, గురవయ్య, అయూబ్, కాంతారావు, రాస్కో సాంబ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లికి బోనాలు



కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామం లో ఆదివారం ముత్యాలమ్మ తల్లి కి మహిళలు శ్రావణమాసం సందర్భంగా బోనాలు సమర్పించారు.గ్రామం లోని మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు.గ్రామ దేవత అయిన బొడ్రాయికి పూజ లు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు వచ్చి మహిళలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,



రైతులు, గ్రామ పెద్దలు, యువజనులు,భక్తులు పూజలు, జలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, అందరు ఆరోగ్యంగా ఉండాలని అందుకుగాను చల్లగా చూడాలని ముత్యాలమ్మ తల్లి కి మొక్కుకున్నారు.బోనాలు సమర్పించారు.మొక్కలు కూడా చెల్లించారు. గ్రామస్తులతో పాటు వారి బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ముత్యాలమ్మ తల్లి ఆలయం కిటకిటలాడింది. దీంతో భక్తుల సందడి నెలకొంది.గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు దశలో శ్రావణ మాస బోనాలు నిర్వహించారు.దీంతో గ్రామంలో కోలాహలంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.పండుగ వాతావరణం లో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ బోనాల ఉత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ నాగమణి, ఉప సర్పంచ్ దేవేండ్ల శైలజ, గ్రామ పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు, తోటకూరి శివయ్య, మాజీ ఎంపిటిసి మల్లెంపాటి నరసింహారావు, మాజీ ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, వేముల వెంకటనారాయణ,వరికొల్లు వీరబాబు, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, వల్లా శ్రీరాములు, దేవేండ్ల కృష్ణయ్య, మేక నాగయ్య, మేక అశోక్, దేవేండ్ల నాగేశ్వరరావు, రాయల సత్యనారాయణ, రాయల భాస్కరరావు, రాయల శ్రీను, వల్లా లక్ష్మయ్య, బత్తుల మల్లయ్య, దేవుండ్ల కొండ, ఎర్రబోయిన కృష్ణయ్య, తమ్మిశెట్టి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను కామేపల్లి, రామకృష్ణాపురం



గ్రామ పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించారు.అనంతరం పార్టీకి సంబంధించిన అంశాలపై వారు వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం,రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సూదనపు కోటయ్య, ఆయా పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు అజ్మీర చిన్న నాయక్, మెట్టు రాము, ఇజ్జి బాబు, బాబు, సర్వయ్య, భూక్య సుమన్ నాయక్, కాశంగి చలమయ్య,తంగెళ్ళపల్లి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# టేకులగూడెం పంచాయతీలో బోనాల సందడి



కారేపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతిలో భాగంగా ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో బోనాల పండుగ సందర్భంగా టేకులగూడెం గ్రామపంచాయతీ లో బోనాల పండుగను పురస్కరించుకొని గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతోమహిళలు బోనాలు ఆదివారం సమర్పించారు. మహిళలు వండిన అన్నం పాలు బెల్లంతో నైవేద్యాన్ని మట్టి కుండలు రాగి కుండలో వండి ముత్యాలమ్మ తల్లికి అత్యధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక బోనాల పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించారని ఈ బోనాలు అత్యంత ప్రాచుర్యం పొందాయని అన్నారు బోనము అంటే భోజనము అనే పదానికి వికృతి రూపమే బోనం అని అర్థం ఊరు పచ్చంగా ఉండాలని పాడిపంటలు పండాలని ఉందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామము అభివృద్ధిలో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య ముత్తి రామారావు గుగ్గిల రామారావు దోమల నాగేశ్వరరావు కోడం సీతారాములు పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్ రావు దోమల సీత కొడెం రమణ గుమ్మడి నరసింహారావు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండాలో తీజ్ పండుగ

## ప్రకృతి బంజారా సంస్కృతి సమ్మేళనమే తీజ్



కారేపల్లి ఆగస్టు: 23 ప్రభాతవార్త

ప్రకృతిని ఆరాధించడంతోపాటు ఎన్నో సంవత్సరాలుగా బంజారాల సంస్కృతి సమ్మేళనమే తీజ్ పండుగ వేడుక అని భాగ్యనగర్ సర్పంచ్ బాణోత్ హీరాలాల్ అన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో నిర్వహించిన తీజ్ నిమజ్జన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూబంజారా సంస్కృతిలో తీజ్ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉందని,ప్రకృతి తో పాటు అందరిని ఒకే చోట కలిపే మహోన్నత పండుగ తీజ్ అన్నారు.బంజారా(లంబాడా ) సమాజం అనాదిగా ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రకృతితో మమేకమై,జీవిస్తున్న సమాజం అని,తమ జీవన విధానంలో,ప్రకృతి కి భూమి కి, పంటలకు,పశుసంపదకు విశేషస్థానం ఉందని, బంజారాల విశిష్ట పండగల్లో తీజ్ ఒకటని అన్నారు. గ్రామం లో గత తొమ్మిది రోజులుగా యువతులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి , ఆదివారం నిమజ్జనం కోసం దేవుళ్లకు నైవేద్యం సమర్పించిన అనంతరం డప్పు చప్పుళ్ళ తో బంజారా సంప్రదాయ నృత్యాలు చేశారు. తీజ్ నిమజ్జనం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, లకావత్ దమ్మా,భగవాన్ దాస్, హతీయ, బాబా, తోప్య,బానోత్ రాంచందర్, మంగీలాల్, లావుడ్యాఈర్య,భూక్యా తారాచంద్, వీరన్న,గాంధీ, రాంబాబు,గోబ్రియ,బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# మండల పరిధిలోనే "ప్రజావాణి"

ఏన్కూరు,ఆగస్టు 23, ప్రభాతవార్త



:మండల కేంద్రంలోని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో "ప్రజా వా ణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా ప రిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ సూచించారు.సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ ప్రజావాణి కార్య క్రమం కొనసాగుతుం దని..వివిధ శాఖలకు చెందిన అధికారులు ఇందులో పాల్గొంటారని ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని ఆమె స్పష్టం చేశారు.గతంలో తమ సమస్యలను విన్నవించుకోవడానికి బాధితులు జిల్లా కలెక్టర్ కా ర్యాలయానికి వెళ్లాల్సి వచ్చేదని..దీని వలన దూరాభారంతో పాటు సమయం కూడా వృధా అయ్యేదని ఎంపీడీవో గుర్తు చేశారు.సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్య క్రమాన్ని మండల స్థాయిలోనే అందుబాటులోకి తెచ్చిందని ఆమె వివరించారు.ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమ స్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆమె తెలిపారు.ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని క్షుణంగా పరిశీలించి..సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ శాఖల సమ న్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ..పే ర్కొన్నారు.

# లాలాపురంలో ముత్యాలమ్మ తల్లి బోనాలు



వైరా టౌన్ ఆగస్టు 23 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం నుంచి ప్రజలకు విముక్తి కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటల సాగుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ తల్లిని, బొడ్రాయిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నారు.

# శాంతినగర్‌లో ముత్యాలమ్మ బోనాలు

అనంతగిరి ఆగస్టు 23 ప్రభాత వార్త:

మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో కొలువైన ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది.మహిళలు నూతన వస్త్రాలు ధరించి, పసుపు కుంకుమలతో బోనాలను అలంకరించి,తలపై ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు.అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గునుకుంట్ల స్వరూప రెడ్డి పాల్గొన్నారు.గ్రామ మహిళలతో కలిసి ఆమె బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పాడిపంటలతో విలసిల్లాలని వేడుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

# కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్రం

## చట్టాలపై లేబర్ కోడ్‌లపై ఏఐటీయూసీ పోరుబాట సత్తుపల్లిలో హోరెత్తిన ఎర్రదండుప్రదర్శన

**సత్తుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త**

కార్మికులు పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను, హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ ఆదాని, అంబానీ, లాంటి కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా ఆరోపించారు. ఖమ్మం జిల్లా 17వ మహాసభల సందర్భంగా ఆదివారం సత్తుపల్లి లోని లక్ష్మీ శ్రీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన సెమినార్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా ముఖ్యఅతిథిగా పాల్గొని పై విధంగా అన్నారు. ఈ మహాసభల సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుండి మహాసభల ప్రాంగణం వరకు బారీ కార్మిక ప్రదర్శన నిర్వహించి, అనంతరం లక్ష్మి శ్రీ ప్రసన్నలో జరిగిన సదస్సులో నరసింహ మాట్లాడుతూ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం దాసోహం చేస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలు తీసుకురావడంతో శ్రామికుల శ్రమ మరింత దోపిడికి గురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనధికారికంగా రోజుకి 10



నుండి 16 గంటలు పని చేయించుకుంటున్నారని, రేపు ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగిస్తే కార్మికుల జీవితాలు బుగ్గిపాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వాలు కార్మికులకు ఏ చట్టాన్ని దయతోనో వారి సంక్షేమం కొరకు ఇవ్వలేదని కార్మిక చట్టాలు కేవలం కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించిన హక్కులన్నారు. కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానాల వల్ల ప్రస్తుతం సంఘటిత రంగంలో కూడా అసంఘటితరంగాన్ని తలపించేలా వేతనాలు ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ భద్రత, పని గంటలు, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై లేబర్ కోడ్‌లు ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు తాము కనీస వేతనాలు నెలకు రూ. 26వేలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేతనాలు తగ్గించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు బిజెపిప్రభుత్వానికి వ్యతిరేకంగామాట్లాడుతూనే మరొకవైపు ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానం తీసుకురావటం బాధాకరమైన విషయమని మండిపడ్డారు. సోమవారం జరిగే మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు బాగం హేమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్. షాబీర్ పాషా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొంటారని కావునా సిపిఐ పార్టీనాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు బారీగా హజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి. క్లైమెంట, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, జిల్లా కార్యదర్శి టి. రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి శ్రీ, వేము రాంబాబు, మహాదేవ లక్ష్మి శ్రీ, జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ,బి.కే.ఎం.యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, సింగరేణి ఏఐటీయూసీ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు తడికమళ్ల యోబు, రంజాన్ బీ, మున్సిపల్ నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్ మియా, టి. లక్ష్మి శ్రీ, సత్తుపల్లి, సుధాకర్, కార్యదర్శి శ్రీనివాసరావు, మల్లైకా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామారావు తెలగారపు, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు కంచి శ్రీను, నాయకులు వల్లెపు శ్రీను, పోలేటి వెంకటేశ్వరరావు, వేంసూరు ఎండీఎం అధ్యక్షురాలు మిట్టపల్లి సత్యావతి, పిల్లి బుచ్చాలుతదితరులు పాల్గొన్నారు.




## రామాలయం నిర్మాణానికి రెండు లక్షల రూపాయల విరాళం

**పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర గ్రామంలో రామాలయం నిర్మాణం నిమిత్తం వంగా రవిశంకర్ రెండు లక్షల రూపాయలు విరాళం ప్రకటించి ఆదివారం రామాలయ నిర్మాణ కమిటీ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య ప్రసాద్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వంగా చంద్రశేఖర్, మేకతోటి కాంతయ్య, గోగినేని రమేష్, ముత్తూరి సత్యం, దుర్గయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామక కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్ష నియామకంపై సమావేశం

**సత్తుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామక కో ఆర్డినేటర్‌గా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ లైబ్రరీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను రాష్ట్ర కాంగ్రెస్‌అధిష్టానం నియమించింది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన డిసిసి అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్ని యోజకవర్గంలో ఆదివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామక కో ఆర్డినేటర్‌గా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీసెక్రటరీ సి.వి. మోహన్ అబ్జర్వర్‌గా పాల్గొన గ టీపీసీసీ అబ్జర్వర్లుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కాంటెస్టెడ్ అభ్యర్థులు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టి సెల్ నాయకులు, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశమై డిసిసి నూతన అధ్యక్షుడి నియామకంపై వారి అభిప్రాయాలను డిసిసి అధ్యక్ష నియామక కోఆర్డినేటర్ గా ఎంపికైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సేకరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో పార్టీని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లే సమర్థవంతమైననాయకత్వాన్ని ఎంపిక చేయడం వంటి అంశాలపైనసమావేశంలో చర్చించారు. డిసిసినూతన అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తల అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకుని పార్టీ అధిష్ఠానానికి నివేదిక అందించనున్నట్లు డిసిసి అధ్యక్ష నియాముక కోఆర్డినేటర్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తెలిపారు.

## ప్రజా వ్యతిరేక పాలన అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### సిపిఐఎం మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గోకినేపల్లి

**సత్తుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త**

కేంద్రంలో ,రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన ఆలంబిస్తున్నాయని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కల్లూరు డివిజన్ కమిటీ సమావేశం ఆదివారం బి లాజర్ అధ్యక్షతనజరిగింది. ఈ కార్యక్రమంలోగోకినేపల్లి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ, హోమ్ మినిస్టర్ అమిత్ షాలు దేశంలో అత్యంత నిరంకుశంగా పరిపాలిస్తూ ప్రజల్ని తీవ్రంగా అణచి వేస్తున్నారని, ఈ మధ్యకాలంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉద్యమకారులు విద్యార్థులు యువసేనలు నరేంద్ర మోడీ అనుసరిస్తున్న అవినీతికర అనైతికమైన దోపిడీ విధానాలపై, ముఖ్యంగా కార్పొరేటు పెట్టుబడిదారీ వర్కమైన పదాన్ని అంబానీ లాంటి పెట్టుబడిదారీ వర్గాలకు దేశ సంపదను దోచిపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం చేయడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 13 సంవత్సరాల పరిపాలన కాలంలో దేశం మరింత ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సంక్షోభంలో పడి ప్రజల యొక్క జీవితాలుఅతలాకుతలంగా మారాయని దీనికి బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. పార్టీ జిల్లాకార్యదర్శి సి వై పుల్లయ్య హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు కానీ అనేకమైన వాగ్దానాలనుంచి ప్రజలను తీవ్రమైనటువంటి నిరాశలోకి నిశ్పృహలలోకి నెట్టివేసిందని ఆయన అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పివాగ్దానం చేసి, కాలయాపన చెస్తున్నరేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలుకు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పరోక్షంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి, జిల్లా సహాయ కార్యదర్శి కే శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్ జి లలిత, కె పుల్లారావు, టీ.రాజు ఒగ్గు నాగిరెడ్డి, మాల్యాద్రి, పరిమళ, వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




# దాతృత్వం చాటుకున్న తోటి స్నేహితులు

**కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త**

మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన మేకల సూర్య కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అందులో ఆబాగంగా అదే గ్రామానికి చెందిన తోటి స్నేహితులు మానవతా దృక్పథంతో చలించి పోయి స్నేహితుని కుమార్తె కోసం వారి దాతృత్వాన్ని చాటుకొని రూ. ఒక లక్ష తొమ్మిది వేల రూపాయలను సూర్య కిరణ్, మోనిక దంపతుల ముద్దుల కుమార్తె చిరంజీవి అభినయశ్రీ పేరు మీద సుకన్య సంవృద్ధి పథకంలో బాగంగా ఫిక్స్ డిపాజిట్ చేసి , డిపాజిట్ చేయించిన బ్యాంక్ ఖాతా పుస్తకాన్ని స్నేహితుల సమక్షంలో ఆదివారం వారి నివాస గృహమునకు వెళ్లి అక్కడ దివంగత మేకల సూర్య కిరణ్ సతీమణి అయిన మోనిక తో పాటు తన కూతురుకు అట్టి పుస్తకాన్ని అందజేసి వారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని చెప్పక తప్పదు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మాలో ఒకటిగా ఉంటూ మంచి స్నేహితున్నీ కోల్పోయామంటూ వారు భావోద్వేగానికి లోనయ్యారు అంతే కాకుండా ఇటువంటి స్నేహితుడు మా మధ్య లేకపోవడం చాలా విషాదకరమని వారు కన్నీటి పర్యంతమయ్యారు. మా మంచి స్నేహితుడు కూతురిని ఈ రూపంలో వారికి మంచి మార్గం చూపించాలనే మార్గంలో ఇట్టి పనిని చేసేమంటూ వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు సూర్యకిరణ్ స్నేహితులను అభినందిస్తున్నారు. ఫాదర్ వినయ్ కుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గూడా రవిబాబు, మేకల లక్ష్మణ్, మేకల రామారావు, మేకల సురేష్, వేము రాజేష్, అడవికట్ల డొమినిక్, మేకల రాజేష్ వేము రాజేష్, వేము నాగరాజు, యర్రం రాజు, మేకల శ్రీనివాస్, పసుపులేటి వెంకటేశ్వర్లు, వేము రామారావు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేటితో ముగియనున్న పవిత్రోత్సవాలు

**యాదగిరిగుట్ట ఆగష్టు 23, (ప్రభాత వార్త**

):యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహా స్వామి దేవస్థా నంలో మూడు రోజులుగా జరుగుతున్న పవిత్ర ఉత్స వాలలో భాగంగా రెండవ రోజు ఆలయంలో తిరుమం జనం, యజ్ఞశాలలో మంటప ద్వారతోరణ పూజ, మూర్తి



కుంభారాధన, పవిత్ర ఆరాధన, పవిత్ర అధివాస ములు నృసింహా మహాలక్ష్మి సుదర్శన మూల



మంత్ర మూర్తి మంత్ర హవన ములు, నిత్య పూర్ణాహుతి, ఆరాధన సాయంత్రం సుదర్శన చక్రము నకు షోడశోపచార ఆరాధన పవిత్ర ధారణ యజ్ఞశాల లో నిత్యవిధి మూలమంత్ర హోమములు పూర్ణాహుతి కార్యక్రమము లు పూర్తి చేశారు ఈ సంద ర్భంగా 108 నూలుపోవుల తో తయారుచేసిన పవిత్ర లను అధివాసాలు చేసి స్వామి అమ్మవార్లకు శ్రీ చక్ర పెరమాలకు సుదర్శన చక్రానికి ధరింపజేశారు అలాగే వాటికి ప్రత్యేక పూజలను నిర్వహించి రెండవ రోజు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమ ములో ప్రధానార్చకులు కాండూరి వేంకటా చార్యులు, సురేంద్ర చార్యులు, శ్రీధర్ ఆచార్యులు మాధవాచా ర్యులు శ్రీనాథ ఆచార్యులు మంగళగిరి నరసింహా మూర్తి, వజ్జల



లక్ష్మణా చార్యులు, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి గజ్వేల్ రఘు వాసం వెంకటేశ్వర్లు నాగరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని బొడ్రాయికి ప్రత్యేక పూజలు

**రాజాపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో ఆదివారం వరుణదేవుడు కరుణించాలని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయికి జలభిషేకం చేశారు . ఈ సందర్భంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ వరుణదేవుడు కరుణించాలని కోరుకున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని,



బొడ్రాయికి నీళ్ల పోసి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కరరెడ్డి , గుల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మెండు మహేందర్ రెడ్డి , మెండు మణికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని కప్పకాముడు ఆట

**చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త**

: చిట్యాల మండలం నేరడ గ్రామపంచాయతీ పరిధిలోని సూదిరెడ్డిగూడెంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గ్రామస్థులు చిన్నారులతో కలిసి కప్పకాముడు ఆడుతూ సంప్రదాయ పాటలు పాడారు. వరుణ దేవుడిని ప్రార్థిస్తూ వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఈ సమయానికి సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నీటితో కళకళలాడేవని తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు



అడుగంటిపోయి బోర్లలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు పడుతున్న ఇబ్బందులను చూసి దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి వసంత, మెండే కేతమ్మ, ఈశ్వరమ్మ, జాల పద్మ, మంజుల, పద్మ, చిరబోయిన జయమ్మ, శోభ, సువర్ణ, పర్వతమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,



**కట్టంగూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త,**

ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన శుభకార్యాల కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కట్టంగూర్ పట్టణానికి చెందిన మద్దెల అంజయ్య గౌడ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యా భివృద్ధులతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన గాదగోని రవి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలంలోని ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి సుధాకర్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కలిమెర గ్రామానికి చెందిన పాదూరి శశిపాల్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి నారెగూడెం గ్రామానికి చెందిన దుప్పెల్లి రామచంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం ఆనందమయంగా సాగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కట్టంగూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, కట్టంగూర్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రాంబాబు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చాల వెంకన్న గౌడ్, చౌగోని రవి, రెడ్డిపల్లి వీరస్వామి, కానుగులింగయ్య, కొంపల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్న గౌడ్, కోమటి దశరథ, , కానుగు శ్రీను, ఉన్నారు.




# ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ప్రజలు, భక్తులు బోనమెత్తారు. ముత్యాలమ్మ తల్లి పండగను భక్తులు, ప్రజలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, కోలాటం, నృత్యాలతో సందడి చేశారు. బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు గ్రామాల లో కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు రాకతో సందడి వాతావరణం నెలకొంది. వర్షాలు సమృద్ధిగా పడాలని పాడి పంటలతో ప్రజలు సంతో షంగా ఉండాలని కొత్తకొత్తూరు గ్రామంలో బొడ్రాయి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని కానిస్టేబుల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉంటే 7 వేలకే నోటిఫికేషన్ ఇవ్వడంలో అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆదివారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లె బోయిన ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వేలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకుండా పరిమిత సంఖ్యలో పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు ఇవ్వడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఖాళీ పోస్టులన్నింటినీ గుర్తించి, ఒకేసారి నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. యువత, నిరుద్యోగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఏఐవైఎఫ్ కార్యదర్శి పాలపాటి అశోక్, కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

### ప్రజలకు తీరనున్న పాస్‌పోర్ట్ కష్టాలు

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగస్టు 23 (ప్రభాతవార్త) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో త్వరలోనే పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఒపిఎస్కె) ఏర్పాటు కానుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి సమర్పించిన లేఖలు, సంప్రదింపులపై అధికారులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అనుమతితో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పీఎస్‌పీ డివిజన్ అండర్ సెక్రటరీకి పరిశీలన నిమిత్తం ప్రతిపా దనలు పంపించినట్లు వివరించారు. కొత్తగూడెం ప్రధాన పారిశ్రామిక, గనుల, వాణిజ్య కేంద్రంగా విస్తరించి ఉందని, ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవల కోసం 75 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మం, మహబూబాబాద్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని గుర్తుచేశారు.



దీనివల్ల వృద్ధు లు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాల పునర్వ్య వస్థీకరణ అనంతరం కొత్త గూడెం ప్రత్యేక జిల్లా కేంద్రంగా మారినందున ఇక్కడే పూర్తి స్థాయి కేంద్రం అవసరమని స్పష్టం చేశారు. ఈ సమస్యను కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని తెలి పారు. త్వరలోనే కేంద్రం నుం చి అధికారిక ఆదేశాలు వెలువడి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రానుందని కొనున్నాయి కూనంనేని తెలిపారు.



## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

### ప్రకృతిని ఆరాధించే విశిష్ట పండుగ బోనాలు

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 (ప్రభాతవార్త): బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లి పరిధిలోని సింగరేణి బంగ్లోస్ గేటు సమీపంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆది వారం శ్రావణమాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడే గొప్ప సంప్రదాయం మన పండుగల్లో దాగి ఉందని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో ప్రజలు అమ్మవార్లను కొలవడం మన ఆచారమన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. పోచమ్మ తల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, ఆలయ ధర్మకర్త రాజ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

### భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ



భద్రాచలం, ప్రభాతవార్త భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆగస్టు 24న సోమవారం ఉద యం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తెలిపారు. కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. డివి జన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్వీకరించి, వాటిపై తగిన చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశిం చారు. ప్రజలు ప్రజావాణి అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని తమ సమస్యలను అధి కారు ల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ కోరారు.

## అంతర్గత పోస్టుల భర్తీకి రాతపరీక్ష



### మెరిట్ ప్రాతిపదికన సింగరేణి అంతర్గత నియామక పరీక్ష

కొత్తగూడెం, ఆగస్టు 23 (ప్రభాతవార్త) సింగరేణి సంస్థలో జూనియర్ టెక్నీషియన్ (ల్యాబ్), టి!!ఎస్ గ్రేడ్-డి, జూనియర్ టెక్నీషియన్ (ఎక్స్ రే), టి!!ఎస్ గ్రేడ్-డి పోస్టుల భర్తీకి ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించారు. ల్యాబ్ విభాగంలో 15 పోస్టులకు 70 మంది, ఎక్స్‌రే విభాగంలో 6 పోస్టులకు 7 మంది పరీక్షకు హాజరయ్యారు. విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమెరాల నిఘా మధ్య పరీక్షను పారద ర్శకంగా నిర్వహించారు. జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సీ ఏ.జే.ఎం. మురళీధరరావు, ఏజీఎం (విజిలెన్స్) ఎస్.వి. మురళీధర రాజు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. నియామకాలు పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతాయని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని వారు సూచించారు. పరీక్ష ఫలితాలను ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్‌సైట్‌తో పాటు ప్రధాన కార్యాలయ నోటీసు బోర్డులో ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఏజీఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు, ఏజీఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్స్ ఎండి. గౌసుద్దీన్, షిండే సాయినాథ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ !!సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలి



భద్రాచలం, ఆగస్టు 23(ప్రభాతవార్త): భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమ వారం (ఆగస్టు 24) నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావా లని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల యూనిట్ అధికారులు ఉద యం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగే గిరిజన దర్బార్‌కు తప్పని సరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. గిరిజనుల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత అధికారు లు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల రెండు రోజుల జిల్లా పర్యటన

### భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్





భద్రాచలం, ఆగస్టు 23(ప్రభాతవార్త): జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ (ఎన్‌సీఎస్టీ) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు కొత్తగూడెంలోని సింగరేణి గెస్ట్‌హౌస్‌కు చేరుకునే కమిషన్ సభ్యులు, 11.30 గంటల వరకు లక్ష్మీదేవిపల్లి మండలం కూనారం గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అశ్వాపురం మండలంలోని హెవీ వాటర్ బోర్డు కాన్ఫరెన్స్ హాల్‌లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అధికారులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. 25వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో సమావేశమై గిరిజనులకు సంబంధించిన పెండింగ్ కేసులు, ఇతర సమస్యలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఎన్‌సీఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటన సందర్భంగా విధు లు కేటాయించిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యటన విజయవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని పీఓ బి.రాహుల్ సూచించారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, ఆగస్టు 23 (ప్రభాతవార్త): సోమవారం కలె క్టరేట్‌లో నిర్వ హించ నున్న ప్రజావాణి కార్య క్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉద యం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలి పారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అం శాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.